SET-4

Series &RQPS

प्रश्न-पत्र कोड
Q.P. Code **50**

रोल नं.
Roll No.

परीक्षार्थी प्रश्न-पत्र कोड को उत्तर-पुस्तिका के मुख-पृष्ठ पर अवश्य लिखें ।
Candidates must write the Q.P. Code on the title page of the answer-book.

नोट

(I) ఈ ప్రశ్న పత్రంలో అచ్చు వేసిన **15** పుటలు ఉన్నాయో లేదో చూడండి.

(II) **6** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.

(III) విద్యార్థి ప్రశ్న పత్రంలో కుడివైపు ఇచ్చిన కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.

(IV) **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నావళి పత్రంలోని వరుస సంఖ్యను రాయండి.**

(V) ఈ ప్రశ్నావళి పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటాయించడం జరిగింది. ప్రశ్నావళి పత్రాన్ని ఉదయం10.15 ని కు ఇవ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నావళి పత్రాన్ని మాత్రమే చదవాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.

NOTE

(I) Please check that this question paper contains **15** printed pages.

(II) Please check that this question paper contains **6** questions.

(III) Q.P. Code given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.

(IV) **Please write down the serial number of the question in the answer-book before attempting it.**

(V) 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the candidates will read the question paper only and will not write any answer on the answer-book during this period.

# తెలుగు – తెలంగాణ

# TELUGU - TELANGANA

సమయం : *3* గంటలు | మొత్తం మార్కులు : *80*

*Time allowed : 3 hours* | *Maximum Marks : 80*

**General Instructions :**

(i) Question paper is divided in __5__ Sections.

(ii) It has __6__ questions.

(iii) Part – A has __2__ questions from __1__ to __2__.

(iv) Part – B has __1__ question from __3__ to __3__.

(v) Part – C has __1__ question from __4__ to __4__.

(vi) Part – D has __1__ question from __5__ to __5__.

(vii) Part – E has __1__ question from __6__ to __6__.

(viii) Attempt questions as per specific instructions.

(ix) Write Question No. in answer book before attempting it.

సాధారణ సూచనలు :

(i) ప్రశ్నపత్రంలో __5__ విభాగాలున్నాయి.

(ii) ఇందులో __6__ ప్రశ్నలున్నాయి.

(iii) విభాగం – A లో __1__ నుండి __2__ వరకు మొత్తం __2__ ప్రశ్నలున్నాయి.

(iv) విభాగం – B లో __3__ నుండి __3__ వరకు మొత్తం __1__ ప్రశ్న వుంది.

(v) విభాగం – C లో __4__ నుండి __4__ వరకు మొత్తం __1__ ప్రశ్న వుంది.

(vi) విభాగం – D లో __5__ నుండి __5__ వరకు మొత్తం __1__ ప్రశ్న వుంది.

(vii) విభాగం – E లో __6__ నుండి __6__ వరకు మొత్తం __1__ ప్రశ్న వుంది.

(viii) ప్రశ్నలను నిర్దేశిత సూచలను అనుసరించి రాయండి.

(ix) జవాబు రాయడానికి ముందు ప్రశ్న సంఖ్యను రాయండి.

## PART – 'A'

## విభాగం – 'ఎ'

1. కింది గద్యాంశాన్ని చదివి, దిగువ ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **5 × 1 = 5**

'తెలుగు జాతి' అనేది ఒక జన సముదాయం. ఆదినుండి భారతదేశంలో భాగంగా ఉంటూనే, తమదైన సంస్కృతి, చారిత్రక వైభవాలతో వెలుగొందిన జాతి 'తెలుగు జాతి'. భారతదేశ రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక చరిత్రలో తెలుగువారిది ఎప్పుడూ ప్రధాన పాత్రే. తెలుగు భాష, సుసంపన్నమైన సాహిత్యం కలిగిన భారతీయ భాషలలో ఒకటిగా వెలుగులీనుతూనే ఉంది. 'తెలుగు' అనేది చాలా ప్రాచీన పదం. ఇది ప్రాచీన ద్రావిడ సంస్కృతికి సంబంధించినది కావచ్చు లేదా ఒక ప్రాంతానికి సంబంధించినది కావచ్చు. తెలుగునాట నివసించే ప్రజల పుట్టుపూర్వోత్తారాలను, భాషా, సంప్రదాయాలను, సాహిత్యాన్ని కొద్దిగా తెలుసుకోవటం అవసరం. ఈనాడు తెలుగు రాష్ట్రాలుగా వ్యవహరించబడే ప్రాంతం మెజారిటీ తెలుగువారి వర్తమాన నివాస భూమి.

తెలుగు భాష, తెలుగు జాతి ప్రాచీనత మీద అనేక పరిశోధనలు జరిగాయి. ఇంకా జరుగుతూనే ఉన్నాయి. ఇప్పుడు తెలుగునేలగా చెప్పుకొనే ఈ ప్రాంతంలో పాత, కొత్త రాతి యుగాలకు చెందిన ఆదిమానవులు నివసించినట్లు అనేక ఆనవాళ్ళు దొరికాయి. అంటే మనకు తెలిసిన చరిత్ర పూర్వయుగం నుంచే ఈ నేలపైన మానవుని ఉనికి ఉండేది.

**ప్రశ్నలు :**

(i) తెలుగు ఏ సంస్కృతికి చెందింది ?

(A) పూర్వయుగం (B) ద్రావిడ సంస్కృతి

(C) భారతీయ (D) రాతియుగం

(ii) తెలుగు జాతి అనేద ఏమిటి ?

(A) ఒక సముదాయం (B) ఒక భాష

(C) గురజాడ (D) దాశరథి

(iii) దేనిమీద అనేక పరిశోధనలు జరిగాయి ?

(A) రాజకీయాలు (B) సంస్కృతి

(C) సాహిత్యం (D) తెలుగు భాష

(iv) మానవుని ఉనికి ఎప్పటి నుంచి ఉంది ?

(A) స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి (B) ఆదినుంచి

(C) పూర్వయుగం (D) ప్రాచీనకాలం నుంచి

(v) భారతదేశ రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక చరిత్రలో తెలుగువారిది ఎలాంటి పాత్ర ?

(A) ప్రధాన పాత్ర (B) అప్రధాన పాత్ర

(C) సాధారణ పాత్ర (D) విశిష్ట పాత్ర

**లేదా (OR)**

గణపతి దేవుడు దక్షిణదేశంపై రెండుసార్లు దండయాత్ర చేశాడు. దీనికి ముఖ్యకారణం సమకాలీన రాజకీయ పరిస్థితులు. ముఖ్యంగా పన్నెండో శతాబ్దపు పూర్వ భాగంలో ఏర్పడిన తెలుగు చోళుల నెల్లూరి రాజ్యం (నెల్లూర్, కడప, చెంగల్పట్ జిల్లాలు కలిసిన ప్రాంతం) లో ఏర్పడిన రాజకీయ పరిణామాలు ఈ దండయాత్రకు కారణమయ్యాయి. నెల్లూరు తెలుగు చోళరాజైన నల్లసిద్ధి విక్రమసింహపురి (నెల్లూరు) రాజధానిగా ఈ రాజ్యాన్ని పరిపాలించాడు. చోళ చక్రవర్తి రెండో రాజాధిరాజు (క్రీ.శ. 1173) బలహీనతను ఆసరాగా తీసుకుని ఇతడు

స్వాతంత్ర్యం ప్రకటించుకొన్నాడు. ఇతని తరువాత నెల్లూరు తెలుగు చోళ రాజ్యాన్ని అతని వారసులైన మొదటి బేతరాజు, ఎర్రసిద్ధి పరిపాలించారు. ఎర్రమనుమసిద్ధికి మొదటి మనుమసిద్ధి, తమ్మసిద్ధి అనే ఇద్దరు కుమారులున్నారు. ఇదే కాలంలో చోళ చక్రవర్తి మూడో కులోత్తుంగ చోళుడు (క్రీ.శ. 1178 – 1216) నెల్లూర్ తెలుగు చోళ రాజ్య వ్యవహారాల్లో జోక్యం చేసుకున్నాడు. మొదటి మనుమసిద్ధి నెల్లూర్ తెలుగు చోళ సింహాసనాన్ని అధిష్టించగానే మూడో కలోత్తుంగ చోళుడు తన సేనలతో నెల్లూరుపై దండెత్తాడు. మనుమసిద్ధి పరాజయం పొందాడు. చోళరాజు కులోత్తుంగుడు తన సార్వభౌమత్వాన్ని అంగీకరించిన 'నల్లసిద్ధికి' నెల్లూర్ తెలుగు చోళ రాజ్యం అప్పగించాడు.

**ప్రశ్నలు :**

(i) మనుమసిద్ధి, తమ్మసిద్ధి ఎవరి కుమారులు ?

(A) బేతరాజు (B) చోళరాజు

(C) రాజాధిరాజు (D) ఎర్రమనుమసిద్ధి

(ii) గణపతి దేవుడు దక్షిణదేశంపై ఎన్నిసార్లు దండయాత్ర చేశాడు ?

(A) రెండుసార్లు (B) మూడుసార్లు

(C) నాలుగుసార్లు (D) అయిదుసార్లు

(iii) చోళరాజు కులోత్తుంగుడు ఎవరికి రాజ్యాన్ని అప్పగించాడు ?

(A) ఎర్రసిద్ధికి (B) నల్లసిద్ధికి

(C) మనుమసిద్ధికి (D) తమ్మసిద్ధికి

(iv) రెండో రాజాధిరాజు ఏ కాలం వాడు ?

(A) 1178 (B) 1216

(C) 1173 (D) 1234

(v) తెలుగు చోళుల నెల్లూరి రాజ్యం ఎప్పుడు ఏర్పడింది ?

(A) పన్నెండవ శతాబ్దం (B) పదమూడవ శతాబ్దం

(C) పద్నాలగవ శతాబ్దం (D) పదిహేనవ శతాబ్దం

2. (a) కింది పద్యాన్ని చదివి దిగువ ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **5 × 1 = 5**

కొత్త బిచ్చగాడు పొద్దెరుగనట్లు –

ఎందుకే ఈ వేళ కూస్తున్నావు

ఏడాదిపాటు సాగిన మౌనవ్రతానికి

ఉద్యాపన చేస్తున్నావా ?

ఔను మరి

నువ్వు నోరుమూసుక్కూర్చుంటే–

ఎవరు నిన్ను గుర్తిస్తారు ?

మా కవులు ఆవాహనం చేసుకోవడం తప్ప –

చిలుకలా, హంసలా, నెమిలిలా

ఏ దేవుళ్లు నిన్ను వాహనం చేసుకొంటారు ?

నల్లనివాళ్ల బ్రతుకు ఎప్పుడూ

ఈ సమాజంలో ఇంతే :

(i) ఈ కవితను రాసింది ఎవరు ?

(A) తిక్కన

(B) కనపర్తి రామచంద్రాచార్యులు

(C) మోతుకూరి పండరీనాథరావు

(D) పరవస్తు చిన్నయసూరి

(ii) మౌనవ్రతం ఎన్నాళ్ళు సాగింది ?

(A) ఏడాది (B) ఆరునెలలు

(C) కొన్నాళ్ళు (D) ఒక నెల

(iii) దేవుడి వాహనం ఏది ?

(A) నెమలి (B) కాకి

(C) కోకిల (D) పావురం

(iv) ఎవరి బతుకు సమాజంలో ఇంతే అని కవి వాపోతాడు ?

(A) పక్షులు (B) జంతువులు

(C) నల్లవాళ్ళు (D) మంచివాళ్ళు

(v) ఉద్యాపన అంటే ఏమిటి ?

(A) ఉద్యానవనం (B) ఉద్దీపన

(C) ఉల్లాసం (D) ఉద్వాసన

(b) కింది గద్యాంశాన్ని చదివి దిగువ ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **5 × 1 = 5**

మగధ దేశమందు మందారవతి యనువనము గలదు. అందు బహుదినముల నుండి మృగకాకములు రెండు మిక్కిలి సఖ్యముతో వాసముచేయుచుండు. ఆ మృగము లెస్సగా బలిసి వనములో విచ్చలవిడి సంచరించుచుండగా నొకనక్క చూచి యిట్లు చింతించె. 'ఆహా ! యీ జింక యెంత పొతరించియున్నది ! ఏలాగున దీని మాంసము నాకు లభించును ? మంచిది. దీనికి నమ్మకము పుట్టించెద' నని యాలోచించి తిన్నగా సమీపముచేరి యిట్లనియె. 'మిత్రుడా ! కుశలమా ?' అనగానే విని యెవ్వడవు నీవని మృగ మడిగెను. నేను నక్కను, నాపేరు సుబుద్ధి. నా బంధువులందఱు నన్నొంటి జేసిపోయిరి. ఈయడివిలో మృతకల్పుడనయి యున్నవాడను. మఱి యెవ్వరితో గాదు దైవముతో జెప్పుచున్నాను వినుము. నిన్ను జూడగానే నాబంధువులందఱు వచ్చినట్లు తోచినది. సజ్జనదర్శనము సమస్త దోషములు పోగొట్టును; సర్వశుభములిచ్చునని పెద్దలు చెప్పుదురు. దానికిదే తార్కాణము. నేను నీతోడ సావాసము చేయవలెనని మిక్కిలి కోరుచున్నాడను.

**ప్రశ్నలు :**

(i) మందారవతి అన్నది ఏమిటి ?

(A) మృగము పేరు (B) నక్క పేరు

(C) వనము పేరు (D) పువ్వు పేరు

(ii) సఖ్యముగా ఉన్నవి ఏవి ?

(A) జింక కాకి (B) జింక నక్క

(C) నక్క కాకి (D) జింక కాకి నక్క

(iii) నక్క పేరేమిటి ?

(A) మృతకల్పుడు (B) సుబుద్ధి

(C) మృగము (D) సజ్జనుడు

(iv) సజ్జనదర్శనము సమస్త ________ పోగొట్టును.

(A) శుభములు (B) సుఖములు

(C) సంపదలు (D) దోషములు

(v) 'సావాసము' అంటే ఏమిటి ?

(A) నివాసము (B) బంధువు

(C) స్నేహము (D) సమస్తము

**PART – 'B'**

**విభాగం – 'బి'**

3. (a) అలంకారాలు: కింది వాటిలో **అయిదింటికి** సమాధానాలను రాయండి. **5 × 1 = 5**

(i) 'సీతాదేవి భూదేవిలా గొప్ప సహనమూర్తి' ఇందులో ఉపమావాచకాన్ని గుర్తించండి.

(A) సీతాదేవి (B) భూదేవి

(C) లా (D) సహనమూర్తి

(ii) ఆ గ్రామమున చెట్లు ఆకాశమును అంటుతున్నవి – ఇందులోని అలంకారం ఏది ?

(A) ఉపమాలంకారం (B) శ్లేషాలంకారం

(C) రూపకాలంకారం (D) అతిశయోక్తి

(iii) రామలక్ష్మణులు రావణ ఇంద్రజిత్తులను సంహరించారు.

(A) అతిశయోక్తి (B) క్రమాలంకారం

(C) అంత్యానుప్రాసం (D) వృత్యనుప్రాస

(iv) గాంధీ స్వరాజ్యమును సాధించెను, మహాత్ములకు సాధ్యముకానిదేది ?

(A) అర్థాంతరన్యాసం (B) ఉపమాలంకారం

(C) శ్లేషాలంకారం (D) అతిశయోక్తి

(v) కిందివాటిలో శ్లేషాలంకార లక్షణం ఏది ?

(A) శబ్దాడంబరం (B) అర్థసంకోచం

(C) రెండు అర్థాలు కల్పించడం (D) అపార్థం కల్పించడం

(vi) దేన్ని వర్ణిస్తామో అది ________

(A) ఉపమేయం (B) ఉరపమానం

(C) ఉపమావాచకం (D) సామాన్యధర్మం

(vii) నేను నీకుమారుడనే కదా – ఇందులోని అలంకారం ఏది ?

(A) రూపకాలంకారం

(B) ఉపమాలంకారం

(C) శ్లేషాలంకారం

(D) అర్థాంతరన్యాసాలంకారం

(b) ఛందస్సు : కింది వాటిలో **అయిందిటికి** సమాధానాలను రాయండి. **5 × 1 = 5**

అని యిట్లయ్యజు దానతిచ్చి మఱి దా నంతర్హితుండైన నె

(i) పైపద్య పాదం ఏ ఛందస్సుకి చెందింది ?

(A) ఉత్పలమాల (B) మత్తేభం

(C) చంపకమాల (D) శార్దూలం

(ii) పై పద్య పాదంలో యతిస్థానంగా గల అక్షరం ?

(A) మ (B) దా

(C) న (D) త

(iii) మ స జ స త త గ – అనే గణాలు ఏ పద్యంలో ఉంటాయి ?

(A) శార్దూలం (B) చంపకమాల

(C) సీసము (D) ఉత్పలమాల

(iv) శార్దూలానికి యతిస్థానం ఎన్నవ అక్షరం ?

(A) 10 వ అక్షరం (B) 14 వ అక్షరం

(C) 11 వ అక్షరం (D) 13 వ అక్షరం

(v) ఉపజాతికి చెందిన పద్యం ఏది ?

(A) చంపకమాల (B) ఉత్పలమాల

(C) శార్దూలం (D) తేటగీతి

(vi) ఆటవెలదిలో మొత్తం ఎన్ని గణాలుంటాయి ?

(A) 10 (B) 12

(C) 14 (D) 16

(vii) ఇంద్రగణాలు 6, సూర్యగణాలు 2 ఉండడం ఏ పద్య లక్షణం ?

(A) చంపకమాల (B) ఉత్పలమాల

(C) సీసం (D) ద్విపద

**PART – 'C'**

**విభాగం – 'సి'**

4. (A) **Poetry :**

**పద్యభాగం :**

(a) ఈ కింద ఇచ్చిన పద్యాల్లో **ఒక దానికి** ప్రతిపదార్థం రాయండి. **1 × 6 = 6**

ఉ. వీరును వారు బండితులు, విక్రమవంతులు, బాహుగర్వదు
ర్వారులు; పూని రిత్త బవరంబున నాఱడి జావబోవ నె
ట్లూరక యుండవచ్చు ? గడు నొప్పెడు మేనులు వాడి కైదువుల్
గూరగ నాటినం బుడమి గూలుట కక్కట ! యోర్వవచ్చునే ?

**లేదా (OR)**

ఉ. వారలు శాంతశూరులు; భవచ్చరణంబులు గొల్వబూని యు
న్నారటుగాక మీ కది మనంబున కప్రియమేని నింతకుం
బోరికి వచ్చుచుండుదురు; భూవర ! రెండు దెఱంగులందు నీ
కారయ బథ్యమేది యగు నవ్విధ మేర్పడ నిశ్చయింపుమా !

(b) కింద ఇచ్చిన ప్రశ్నలలో **ఒక దానికి** వంద పదాలలో సమాధానం రాయండి. **1 × 5 = 5**

(i) గంగా ప్రవాహాన్ని కవి ఎలా వర్ణించాడో వివరించండి.

(ii) భగీరథుని పట్టుదలను గురించి రాయండి.

(c) కింద ఇచ్చిన ప్రశ్నలలో **మూడింటికి** ఏక వాక్య సమాధానం రాయండి. **3 × 1 = 3**

(i) కోకిలను ఎవరు తరిమి కొట్టారు ?

(ii) ధవళ పారావతం అంటే ఏమిటి ?

(iii) కనపర్తికి ఉన్న బిరుదు ఏది ?

(iv) కోకిల పాటకు లభించిన స్పందన ఎలా ఉంది ?

(v) కోకిల పాఠం రాసిన కవిది ఏ ఊరు ?

(B) **Prose :**

**గద్యభాగం :**

(a) ఈ కింద ఇచ్చిన ప్రశ్నలలో **రెండింటికి** వంద పదాలలో సమాధానాలు రాయండి. **2 × 5 = 10**

(i) ముసలి గద్ద కథను రాయండి.

(ii) మృగకాకముల స్నేహాన్ని వివరించండి.

(iii) కొమర్రాజు సాహిత్యసేవ ఎలాంటిది ?

(iv) తెలుగు భాషను సంస్థానాలు ఎలా ఆదరించాయి ?

(v) దేవులపల్లి రామానుజరావు.

(b) ఈ కింద ఇచ్చిన ప్రశ్నలలో **మూడింటికి** ఒక వాక్యంలో సమాధానాలు రాయండి. **3 × 1 = 3**

(i) సృజన శీలత పాఠం రచయితను గురించి రాయండి.

(ii) సృజనాత్మకత జీవన సరళిని ఎలా మారుస్తుంది ?

(iii) రాబోయే పరిణామాలు ఎలా ఉంటాయని కలాం చెప్పారు ?

(iv) రైట్‌సోదరులు సాధించిన విజయం ఏమిటి ?

(c) ఉపవాచకం: కింద ఇచ్చిన ప్రశ్నలలో **ఒక దానికి** 120 పదాలలో జవాబు రాయండి. **1 × 6 = 6**

(i) ముద్దు రామకృష్ణయ్యకు విదేశయాత్రకు పాస్‌పోర్టు ఎలా లభించింది ?

(ii) ముద్దు రామకృష్ణయ్య అనుభవాల్లో మీకు నచ్చినవి రాయండి.

## PART – 'D'

## విభాగం – 'డి'

## సాహిత్య చరిత్ర (History of Literature)

5. ఈ కింది ప్రశ్నలలో **రెండింటికి** 100 పదాలలో సమాధానాలు రాయండి. **2 × 5 = 10**

(i) అల్లసాని కవిత్వం గురించి రాయండి.

(ii) శ్రీ కాళహస్తీశ్వర మహాత్మ్యాన్ని గురించి వివరించండి.

(iii) మహాప్రస్థానం గురించి వివరించండి.

(iv) నిజాం పాలనను దాశరథి ఏ విధంగా ఎదిరించాడు ?

## PART – 'E'

## విభాగం – 'ఇ'

6. (a) ఈ కింది వాటిలో **ఒక** దానికి సంభాషణలు రాయండి. **1 × 6 = 6**

(i) ఇద్దరు స్నేహితులు చార్మినార్‌కు సంబంధించిన విశేషాలు మాట్లాడుకోవడం.

**లేదా (OR)**

(ii) మాతృభాషలో చదవడం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థి, ఉపాధ్యాయుడు సంభాషించుకోవడం.

(b) ఈ కింది ఇంగ్లీషు వాక్యాలను **తెలుగులోకి** అనువదించండి. **6**

Dolphins are regarded as the friendliest creatures in the sea and stories of them helping drowning sailors have been common since Roman times. The more we learn about dolphins, the more we realize that their society is more complex than people previously imagined. They look after other dolphins when they are ill, care for pregnant mothers and protect the weakest in the community, as we do. Some scientists have suggested that dolphins have a language but it is much more probable that they communicate with each other without needing words. Could any of these mammals be more intelligent than man ? Certainly the most common argument in favor of man's superiority over them that we can kill them more easily than they can kill us is the least satisfactory. On the contrary, the more we discover about these remarkable creatures, the less we appear superior when we destroy them.

---